# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ నవంబర్ 03 ఆదివారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 106

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# మోదీజీ.. ఇదీ మా గ్యారంటీ

తెలంగాణలో గతేడాది కాంగ్రెస్ పార్టీ పాలనాపగ్గాలు చేపట్టిన 2 రోజుల్లోనే 2 హామీల అమలు ప్రారంభించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన ప్రకటనలో తెలంగాణ గురించి పలు అవాస్తవాలు చెప్పారని విమర్శించారు.

**పగ్గాలు చేపట్టిన 2 రోజుల్లోనే 2 హామీలు అమలు చేశాం**

**11 నెలల వ్యవధిలోనే 50,000 కొలువులిచ్చాం**

**రైతుల ఖాతాలో రూ.18 వేల కోట్లు జమచేశాం**

**ఎక్స్ వేదికగా ప్రధానికి సీఎం రేవంత్ సమాధానం**

హైదరాబాద్: తెలంగాణలో గతేడాది కాంగ్రెస్ పార్టీ పాలనాపగ్గాలు చేపట్టిన 2 రోజుల్లోనే 2 హామీల అమలు ప్రారంభించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. హామీలను కాంగ్రెస్ ప్రభుత్వాలు అమలు చేయడం లేదంటూ ఇటీవల ప్రధాని మోదీ చేసిన ప్రకటనలో తెలంగాణ గురించి పలు అవాస్తవాలు చెప్పారని విమర్శించారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి శనివారం 'ఎక్స్' వేదికగా ప్రధానికి సమాధానం ఇచ్చారు. "మా రాష్ట్రం, తెలంగాణ ప్రభుత్వం గురించి మీరు చేసిన ప్రకటనలో అనేక అపోహలు, అవాస్తవాలు ఉన్నాయి. దాదాపు దశాబ్దంపాటు సాగిన భారాస దుష్పరిపాలన తర్వాత 2023 డిసెంబరు 7న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ప్రజల్లో ఆనందం, ఆశలు వెల్లువెత్తాయి. వారికి మేం ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు మా నిబద్ధతకు నిదర్శనం. భారాస పాలనలో తెలంగాణలో ఏర్పడిన చీకటిని కాంగ్రెస్ ప్రభుత్వం ఉదయించే సూర్యుడిలా అంతం చేసింది. తెలంగాణ ఇప్పుడు ప్రకాశిస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన రెండు రోజుల్లోనే... ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీల అమలును ప్రారంభించింది. గత 11 నెలల్లో తెలంగాణ సోదరీమణులు, తల్లులు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రాష్ట్రవ్యాప్తంగా 101 కోట్లకు పైగా ఉచిత బస్సు ప్రయాణాలు చేశారు. ఈ ప్రయాణ ఛార్జీలకు చెల్లించాల్సిన



రూ.3,433.36 కోట్లు వారికి ఆదా అయ్యాయి.

**22.22 లక్షల మంది రైతులకు రూ.18 వేల కోట్ల రుణమాఫీ**

మా పాలనాకాలంలో మొదటి సంవత్సరం కూడా పూర్తికాకముందే రైతు రుణమాఫీ అమలు చేశాం. దీంతో 22.22 లక్షల మంది రైతులు ఇప్పుడు బ్యాంకులో బాకీ తీరిపోయి రాజులా జీవిస్తున్నారు. ఒక్కో రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ జరిగింది. 25 రోజుల వ్యవధిలో రూ.18 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా దేశంలోనే అతిపెద్ద రుణమాఫీని అమలు చేసి చూపించాం. ఇళ్లలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. భాజపా పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు ఎక్కువగా ఉండగా.. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో కేవలం రూ.500కే లభిస్తుండటం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకూ 42,90,246 మంది రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకంతో లబ్ధి పొందారు. 50,000 మందికి ఉద్యోగాలు.. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పరీక్షల నిర్వహణలో గత ప్రభుత్వం విఫలమైంది. కాంగ్రెస్ సర్కారు అన్ని స్థాయిల ఉద్యోగాల భర్తీ పరీక్షలను క్రమంతప్పకుండా నిర్వహిస్తోంది. 11 నెలల కంటే తక్కువ సమయంలోనే 50,000 మంది అర్హులైన యువతకు కొలువులు ఇచ్చింది. ఈ రికార్డును భాజపా పాలిత రాష్ట్రాల్లో ఏదీ సాధించలేదు. సంక్షేమ హాస్టళ్లలో పేద పిల్లలకు ఇచ్చే డైట్ ఛార్జీలను దాదాపు ఎనిమిదేళ్ల తర్వాత 40 శాతం పెంచాం. గతంలో నిర్లక్ష్యానికి గురైన మూసీ నదికి పునర్వైభవం తీసుకొస్తున్నాం. గత 10 ఏళ్లలో ఆక్రమణలకు గురైన, ధ్వంసమైన చెరువులు, ఇతర నీటి వనరులను రక్షిస్తున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క అంగుళం చెరువు కూడా ఆక్రమణకు గురికాలేదు. ఫ్యూచర్ సిటీకి మాస్టర్‌ప్లాన్ ఖరారవుతోంది.



2లో

**25నుంచి పార్లమెంట్ సమావేశాలు**

కీలక బిల్లులకు ఆమోదించే అవకాశం



2లో

**ఆనాడు బిఆర్ఎస్ కూడా మూసీ ప్రణాళిక చేసింది**

ఇప్పుడేమో కాదని వదిస్తోంది: అసదుద్దీన్ ఓవైసీ

# తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి



హైదరాబాద్: పోరాడి సాధించుకొని పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ప్రజాస్వామిక తెలంగాణలో మళ్లీ ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెలంగాణ తెల్లవారే రోజులొచ్చాయని 'ఎక్స్' వేదికగా అన్నారు. "పోరాడి సాధించుకొని పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలో ప్రశ్నిస్తే కేసులు.. హక్కులను అడిగితే బెదిరింపులు.. పోరాడితే సస్పెన్షన్లు.. ఇది నియంతృత్వ రాజ్యం.. నిర్బంధాన్ని నిర్మిస్తున్న ప్రభుత్వం. పోరాటం తెలంగాణకు కొత్తకాదు.. ఈ మట్టి పొత్తిళ్ళలో పోరాటం ఉన్నది. ఆ సహజత్వాన్ని ఎత్తిపడుతూ నిర్బంధాన్ని ఎదురిస్తాం.. ప్రజాస్వామిక తెలంగాణ పునరుద్దరణకై పోరాడుతాం"అని పేర్కొన్నారు.పోరాడి సాధించుకొని.. పదేళ్లు స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకున్న తెలంగాణలో మళ్లీ ఎమర్జెన్సీ రోజులొచ్చాయి..ప్రజాస్వామిక తెలంగాణలో..మళ్లీ ఎనుకటికాలంలా బూటుకాళ్ల శబ్దాలతో తెలంగాణ తెల్లవారే రోజులొచ్చాయి..



# లాంచీ సర్వీసుల లాంచింగ్

**శ్రీశైలం యాత్రలు ప్రారంభం**

**110 కిలోమీటర్ల మేర నదిలో ఆహ్లాదకర ప్రయాణం.. టికెట్ పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1,600**

**సాగర్ నుంచి ప్రారంభించిన నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్**

నాగార్జునసాగర్: ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలంకు కృష్ణానదిలో ఒకేరోజు రెండు ప్రధాన కేంద్రాల నుంచి లాంచీ సర్వీసులు ప్రారంభమయ్యాయి. నాగార్జున సాగర్ నుంచి ఒకటి, సోమశిల నుంచి మరొక లాంచీ సర్వీ స్‌ను శనివారం ప్రారంభించారు. పర్యాటకశాఖ ఆధ్వర్యంలో వీటిని నడుపుతున్నారు. కార్తీకమాసం తొలిరోజున శనివారం నాగార్జునసాగర్ నుంచి నందికొండ మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ జెండా ఊపి లాంచీని ప్రారంభించారు. నాగార్జున సాగర్ జలాశయంలో సరిపడా నీటి లభ్యత లేకపోవడం, కరోనా తదితర కారణాలతో ఐదు సంవత్సరాలుగా నాగా ర్జునసాగర్ నుంచి శ్రీశైలానికి లాంచీ ప్రయాణాన్ని నిలిపి వేశారు.

# రాష్ట్రం వాటా రూ.7,313 కోట్లు... కేంద్రం ఖర్చు రూ.4,230 కోట్లు



హైదరాబాద్: రాజధానిలో మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రెండోదశ మొదటి భాగంలో 76.4 కి.మీ. మార్గానికి రూ.24,269 కోట్ల వ్యయం అవుతుందని సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లో అంచనా వేశారు. డీపీఆర్‌పై గత నెల 26న చర్చించిన రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించారు. అందుకు అనుగుణంగా పరిపాలన అనుమతులు జారీ చేస్తూ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను జత చేస్తూ ట్రాఫిక్ అధ్యయన నివేదికలతో కలిపి డీపీఆర్‌లను కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నారు.

రెండు భాగాలుగా... హైదరాబాద్‌లో దాదాపు రూ.22వేల కోట్లతో మొదటి దశ మెట్రో చేపట్టారు. మూడు కారిడార్లలో 69 కి.మీ. మేర ప్రస్తుతం సేవలు అందిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామిగా ఇది గుర్తింపు పొందింది. మెట్రో రెండోదశని 2 భాగాలుగా చేపట్టాలని నిర్ణయించింది.

# ఎమ్మెస్ఎన్ కంపెనీ ఎదుట కార్మికుల భారీ ధర్నా.

## - సరిగా వేతనాలు ఇవ్వడం లేదని ఆరోపణ.

**వేగుచుక్క న్యూస్, భిక్కనూరు, నవంబర్ 2:**

ఎంఎస్ఎన్ ఫార్మా కంపెనీ వద్ద శనివారం మధ్యాహ్నం డైలీ వైస్ లేబర్ లు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. కంపెనీ గేటు వద్ద సూమారు 2 గంటలకు పైగా బైఠాయించిన కార్మికులు యాజమాన్యానికి, కాంట్రాక్టర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ, తమకు హెచ్ఆర్ తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, సమయపాలన లేకుండా ఇష్టం వచ్చినట్లుగా తమతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈఎస్ఐ, పీఎఫ్ కట్ చేయడం లేదని, అడిగితే సరైన సమాధానం చెప్పకపోగా ఆగ్రహం వ్యక్తం చేస్తూన్నారని అన్నారు. తమకు సరిగా వేతనాలు సైతం ఇవ్వడం లేదని, ఓటీ చేసిన వారికి వేతనం ఇవ్వకపోవడం, భోజనం సైతం పెట్టడం లేదని

ఆరోపించారు. యాజమాన్యం వచ్చి తమకు హామీ ఇవ్వాలని, తమకు న్యాయం జరిగేంతవరకు

ఇక్కడి నుంచి జరిగేది లేదని తేల్చిచెప్పి,

కంపెనీ ముందు బీష్మించుకొని కూర్చున్నారు.



## 25నుంచి పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం సమాయత్తమవుతోంది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకూ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలిసింది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదనపై ఈ శీతాకాల సమావేశాల్లో కీలకంగా చర్చించనున్నారు. వక్ఫ్ సవరణ బిల్లు 2024కు కూడా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోద ముద్ర పడే అవకాశం ఉంది. 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' ప్రతిపాదన, వక్ఫ్ సవరణ బిల్లు.. ప్రధానంగా ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఈ రెండు అంశాల చుట్టూనే వాడీవేడిగా సాగనున్నాయి. 'వన్ నేషన్ -వన్ ఎలక్షన్' ప్రతిపాదనకు కేంద్ర కేబినెట్ ఇప్పటికే ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన నివేదికను మంత్రివర్గం ఏకగ్రీవంగా ఆమోదించింది. జమిలి ఎన్నికల నిర్వహణ కోసం 18 రాజ్యాంగ సవరణలను ఈ హైలెవల్ కమిటీ సిఫార్సు చేసింది. కాగా, వన్ నేషన్ వన్ ఎలక్షన్‌ను ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. పార్లమెంట్‌లో బిల్లును అడ్డుకుంటామని 15 విపక్ష పార్టీలు ఇప్పటికే హెచ్చరించాయి.దేశంలోని ఓటర్లు అందరూ లోక్ సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒకేసారి ఓటు హక్కును వినియోగించు కోవడం. కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రతినిధులను ఎన్నుకునేందుకు ఒకే సమయంలో కాకపోయినా... ఒకే ఏడాదిలో ప్రజలు ఓటేస్తారు.

## ఆనాడు బిఆర్ఎస్ కూడా మూసీ ప్రణాళిక చేసింది

హైదరాబాద్: మూసీ ప్రక్షాళన కోసం ఆనాడు బిఆర్ఎస్ ప్రణాళికలు చేసి ఇవాళ్ల మాటమార్చి మాట్లాడడం దారుణమని, భారాస నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మూసీ ప్రక్షాళన కోసం భారాస ప్రణాళికలు చేయలేదా? ఆ ప్రణాళిక వద్దని నేను చెప్పలేదా? అప్పటి విషయాలన్నీ ఇప్పుడు బయటపెట్టాలా? నేను నోరు విప్పితే భారాస వాళ్లు ఇబ్బంది పడతారని అన్నారు. ఇళ్లు కదల్చకుండా మూసీ ప్రక్షాళన చేస్తే స్వాగతిస్తాం. భారాస విధానాలు స్థిరంగా ఉండాలి. ఆ పార్టీకి జీహెచ్ఎంసీలో ఎక్కువ సీట్లు మా చలవే. ఎంఐఎం మద్దతుతోనే ఎక్కువ సీట్లు వచ్చాయి. 24 మందిని మార్చి ఉంటే భారాస మళ్లీ గెలిచేది. అప్పట్లో ఆ పార్టీ నేతలకు అహంకారం ఉండేది. ఎక్కువ మంది సంతానం ఉండాలని చంద్రబాబు, స్టాలిన్ అంటున్నారు. అదే విషయాన్ని నేను చెప్పి ఉంటే రాద్ధాంతం చేసేవారు. దక్షిణ భారత్‌లో జననాల రేటు తక్కువగా ఉందని చంద్రబాబు గుర్తించారు. జనాభా ప్రకారం నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి నష్టం. అసెంబ్లీ, లోక్‌సభ స్థానాల సంఖ్య తగ్గుతుంది. బాగా పనిచేసిన రాష్ట్రాలను ప్రోత్సహించకుండా శిక్షిస్తే ఏం లాభమని అసదుద్దీన్ ప్రశ్నించారు.

## తిరుమలకు పోటెత్తిన భక్తులు

తిరుమల: తిరుమలకు మరోమారు భక్తులు పోటెత్తారు. దీపావళి పండుగ, వారాంతపు సెలవులు కలిసి రావడంతో శ్రీవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు చేరుకున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి తిరుమలకు భక్తులు తాకిడి పెరగడంతో ఎలాంటి టోకెన్లు లేని సామాన్య భక్తులకు.. శ్రీవారిని దర్శించుకునేందుకు సుమారు 24 గంటల సమయం పడుతోందని సమాచారం. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లతో పాటు నారాయణగిరి ఉద్యానవనంలోని షెడ్లు అన్నీ పూర్తిగా నిండి.. వెలుపలకు వచ్చిన క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తితిదే అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేశారు. వెలుపల క్యూ లైన్‌లో ఉన్న భక్తులతో పాటు కంపార్ట్‌మెంట్లు, షెడ్లల్లో ఉన్న భక్తులకు నిర్విరామంగా అన్నపానీయాలను శ్రీవారి సేవకులు సరఫరా చేస్తున్నారు.

## నీ కుర్చీకే దిక్కు లేదు

**హైదరాబాద్:** బిజెపి కార్యాలయంలో ఏలేటి మహేశ్వర రెడ్డికే కుర్చీ లేదని, ఆయన ముందు తన కుర్చీ గురించి చూసుకోవాలని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సూచించారు. కాంగ్రెస్‌లో ఏదో జరిగిపోతుందని అంటూ చేసే వ్యాఖ్యలతో ప్రచారం రాదని గుర్తించాలని అన్నారు. అసలు మహేశ్వర్ రెడ్డికి కాంగ్రెస్ విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మార్చి ఆయన స్థానంలో మరొకరికి సీఎం బాధ్యతలు అప్పగిస్తారంటూ బీజేపీ పక్షనేత మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డికి కుర్చీనే లేదన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటెందన్నారు. ప్రస్తుతం సీఎం ఉండగా కొత్త సీఎం అనే ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు. ఈ నెల 6 లేదా 7 వ తేదిన కుల గణనపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మల్లికార్జున్ ఖర్గే ఎన్నికల హామీలపై మాట్లాడిన విషయాలను కొందరు వక్రీకరిస్తున్నారని అన్నారు. ప్రజలు తమపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. దేశంలో ఎవరు ఎంత జనాభా ఉంటే అంతే ఫలాలు అందాలని రాహుల్ గాంధీ భావించారని మహేశ్ కుమార్ గౌడ్ చెప్పారు. కుల గణన పై ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతోందని తెలిపారు. కుల గణనపై కుల సంఘాల నాయకులు, విద్యార్థి సంఘాల నాయకులు, మేధావుల తో రాహుల్ గాంధీ సమావేశం అవుతారని తెలిపారు. ఈ నెల 5 వ తేదిన బోయిన్ పల్లి ఐడియాలజీ సెంటర్ లో సాయంత్రం 4 గంటలకు రాహుల్ గాంధీ కుల, విద్యార్థి సంఘాల నాయకుల సమావేశం అవుతారని వెల్లడించారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సర్వే లో పాల్గొనాలని టీపీసీసీ చీఫ్ కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఉండగా మళ్ళీ కొత్త సీఎం ప్రస్తావన ఎందుకు వస్తుందన్నారు.

# అధికారం అడ్డం పెట్టుకుని అక్రమాలు

### రాజభోగాల కోసం ప్యాలెస్‌ల నిర్మాణం

### పర్యావరణ విధ్వంసంతో రుషికొండలో ప్యాలెస్‌లు

### భోగ విలాసాల కోసం ప్రజాధనం దుర్వినియోగం

### జగన్ తీరుపై మండిపడ్డ సిఎం చంద్రబాబు



**విశాఖపట్టణం:** రుషికొండ నిర్మాణాలు చూస్తే గుండె చెదిరే నిజాలు వెలుగు చూస్తున్నాయని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అధికారం అడ్డు పెట్టుకొని చేసే తప్పులకు ఇదో కేస్ స్టడీ అంటూ మండిపడ్డారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటివి సాధ్యమా అనిపించిందని.. కలలో కూడా ఊహించలేమన్నారు. ఇటువంటి నేరాలు చెయ్యాలంటే చాలా తెగించాలి.. ఒక వ్యక్తి విలాసాల కోసం ఇంత దారుణమా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చాలా దేశాలు తిరిగానని, పాలకులను చూశాను కానీ
ఒక సీఎం విలాసం కోసం పర్యావరణ విధ్వంసం చేసి ప్యాలెస్ నిర్మించుకోవడం చేయలేదన్నారు.
ఒక ముఖ్యమంత్రి విలాసం కోసం పర్యావరణాన్ని విధ్వంసం చేసి ప్యాలెస్ కట్టుకోవడం ఎక్కడా చూడలేదని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. గత వైకాపా ప్రభుత్వం హయాంలో రుషికొండపై నిర్మించిన భవనాలను మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబు పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎవరూ కలలో కూడా ఊహించనిది జరిగింది. ఒక వ్యక్తి విలాస వంతమైన జీవితం కోసం ఏవిధంగా కార్యక్రమాలు చేస్తాడనేది ఇక్కడి భవనాలు చూశాకే తెలిసింది. గుండె చెదిరిపోయే నిజాలు బయటకు వస్తున్నాయి. గతంలో.. మీడియా, ఇతరులు ఎంత ప్రయత్నించినా రుషికొండపై ఏం చేస్తున్నారో తెలియకుండా చేశారు. ఎన్జీటీ, హైకోర్టు, కేంద్ర ప్రభుత్వాన్ని మభ్యపెట్టారు. ఒక రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకొని ఏ విధంగా చేయగలరో అనే దానికి ఇక్కడి పరిస్థితి ఒక ఉదాహరణ. నేను, నా మిత్రుడు పవన్ కల్యాణ్ కూడా ఇక్కడకు రావాలని ప్రయత్నించాం. ఎవరినీ రానీయకుండా చేశారు. ఇవాళ ఇక్కడ ఏం జరిగిందో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది.. ఆ అధికారం ప్రజలే మాకు ఇచ్చారు. రుషికొండ బీచ్.. విశాఖలోనే అత్యంత అందమైన ప్రాంతం. భవనాల్లో ఎక్కడ కూర్చున్నా సముద్రం వ్యూ కనిపించేలా కట్టారు. పూర్వం రాజులు, చక్రవర్తులు కూడా ఇలాంటి భవనాలు నిర్మించుకోలేదని చంద్రబాబు అన్నారు. ఒక వ్యక్తి తన స్వార్థం కోసం ఇలాంటి పనులు చేశారు. ఇలాంటి విలాసవంతమైన భవనాలు నిర్మిస్తున్నారని ఊహించలేం. ప్రజాధనంతో ఇలాంటి భవనాలు కట్టుకోవడం దారుణం. ఈ భవనాలు చూసి ఆశ్చర్యం, ఉద్వేగం కలిగింది. బాత్ టబ్ కోసం రూ.36లక్షలు ఖర్చు చేశారు. ఫ్యాన్సీ ఫ్యాన్లు పెట్టారు. ఇలాంటి షాండ్లియర్లు కూడా నేనెక్కడా చూడలేదు. భవనాలకు మార్బుల్స్ విదేశాల నుంచి తీసుకొచ్చారు. చాలా దేశాలు తిరిగా.. ఎంతో మంది నేతలను చూశాను కానీ, ఎవరూ ఇలాంటి ప్యాలెస్‌లు కట్టుకోలేదు. దిల్లీ పెద్దలు కూడా విశాఖలోని నేవీ గెస్ట్‌హౌస్‌లోనే ఉన్నారు. పర్యాటకశాఖ కోసమే నిర్మించామని అనేకసార్లు చెప్పారు. పేదలను ఆదుకుంటామనేవారు ఇలాంటివి కట్టుకుంటారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ.400 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. ఈ నిధులు ఖర్చు పెడితే రోడ్లపై గుంతలు పూడ్చటం పూర్తయ్యేది. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో పనికివస్తారా? ప్రజలు ఆలోచించాలి. ఈ భవనాలు అందరికీ చూపిస్తాం. వీటిని దేనికి వాడుకోవాలో నాకు అర్థం కావడం లేదు. ఇక్కడ క్యాంప్ ఆఫీస్ కట్టడం ఏమిటో అర్థం కాలేదు. ప్రజలంటే ఎంతో కొంత భయం ఉంటే సమాధానం చెప్పాలి. ప్రజాధనం దోచుకుని గతంలో ఊరికొక ప్యాలెస్ కట్టుకున్నారు. అధికారంలో శాశ్వతంగా ఉంటాననే భ్రమలతో ఇలాంటివి కట్టారు. విశాఖ ప్రజలను మోసం చేసేందుకు ఇలాంటి తప్పుడు పనులు చేశారు' అని చంద్రబాబు విమర్శించారు.నిర్మాణ వ్యయం బిల్లులు అన్నీ ప్రజల ముందు పెడతామన్నారు.

టబ్ కోసం 36లక్షలు, కమోడ్ కోసం 12లక్షలు ఖర్చు చేశారని చెప్పారు. 9.88ఎకరాల్లో ఏడు బ్లాకుల్లో విలాసవంతమైన భవనాలు నిర్మించారని చెప్పారు. 13వేల 543చదరపు మీటర్ల నిర్మాణం జరిగిందన్నారు. అదిరిపోయే బిల్డింగ్‌లు నిర్మించి కొండను తొలిచేసి కొండ చరియలు విరిగిపడకుండా జపాన్ టెక్నాలజీ వాడారని వెల్లడించారు.

# ప్రజాస్వామ్యమే తెలుగుదేశం పునాది !

భారతదేశం పునాదులే ప్రజాస్వామిక వ్యవస్థపై ఉన్నాయి. రాజకీయ పార్టీలు కూడా ఇదే విధానం అవలం బించి, ప్రజల్లో ఉన్నంత కాలం మనగలుగుతాయి. అలాకాకుండా ఏకపక్ష, నిరంకుశ, కుటుంబ పాలనకు కట్టుబడితే అవి కాలక్రమంలో అంతర్ధానం అవుతాయి. తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ ఎన్టీ రామారావు ఓ ఉదాత్త ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన ఉన్నంత కాలం పార్టీని అదే ఆశయం తో నడిపించారు. పార్టీ ఏర్పాటుతో బడుగు, బలహీనవర్గాలకు రాజకీయ ప్రవేశం దక్కింది.ఎందరికో టిడిపి రాజకీయ ఆశ్రయం ఇచ్చింది. ఎందరో రాజకీయాంగా ఎదిగారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గతంలో ఎప్పుడూ లేనంతగా మార్పులు తీసుకుని రావడంలో టిడిపి కీలక భూమిక పోషించింది.ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ప్రజల్లో నిరంతరంగా నిలిచి వారితో కలసి నడిచింది. ప్రధానంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకు రాజకీయ వేదికగా నిలిచింది. పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నింపింది. చంద్రబాబు నాయుడు పార్టీ పగ్గాలు అందుకున్నాక కూడా పార్టీని నిరంతరం ప్రజల్లో ఉండేలా చేయడంలో విజయం సాధించారు. ఆ మేరకు కృతకృత్యులు అయ్యారు. ఇది ప్రజల పార్టీ అని నిరూపించారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ కాలం నుంచి నేటి వరకు అధికారంలో ఉన్నా..లేకున్నా ప్రజల్లో నిలవడానికి కూడా కారణం అదే. అంకితభావం కలిగిన కార్యకర్తలు తోడుగా ఉన్నారు. పార్టీలోకి ఎందరో వచ్చినా..ఎందరో వెళ్లినా, అధికారం లో ఉన్నా, అధికారం లో లేకున్నా పార్టీ మాత్రం చెక్కుచెదరలేదు. ఓ రకంగా చెప్పాలంటే చంద్రబాబు దక్షతకు ఇది నిదర్శనం. దేశంలో ఎన్నో పార్టీలు వచ్చాయి. పోయాయి. ఎందరో తెరమరుగు అయ్యారు. ఎన్నో పార్టీలు ప్రజల నుంచి దూరం అయ్యాయి. అయితే టిడిపి మాత్రం తన ఉనికిని చాటుతూ ప్రజల్లో నిరంతరంగా ఉండేలా ఎప్పటి కప్పుడు తన ప్రణాళికలు మార్చుకుంటూ ముందుకు సాగడంలో నాయకత్వం చేస్తున్న కృషిని అభినందించాల్సిందే. చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో, ఓ 15 ఏళ్లు విపక్షంలో ఉన్నా.. పార్టీని ఎక్కడా పట్టు సడలకుండా కాపాడుకోగలిగారు. కొందరు నేతలు పార్టీని విడిచి వెళ్లినా పట్టించుకోలేదు. గత ఐదేళ్లలో జగన్ చంద్రబాబునే టార్గెట్ చేసి,టిడిపిని అణచివేయాలని చూశారు. కేసులతో నేతలను జైల్లో వేయించారు. అలాగే అనేక రకాలుగా విధ్వంస పాలన చేసారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను పట్టించుకోలేదు. ఇదంతా విపక్షాల దుష్ప్రచారంగా ప్రచారం చేశారు. అయినా టిడిపి ఎక్కడా చెక్కుచెదరలేదు. తన పట్టును వీడలేదు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేసింది. ప్రజల్లో విశ్వాసం కలిగించింది. ఓ రకంగా చెప్పాలంటే ప్రాంతీయ పార్టీల్లో గట్టిగా నిలబడ గలిగిన పార్టీల్లో తెలుగుదేశం ముందుంటుంది. తమిళనాట అధికారంలో ఉన్న డిఎంకె కూడా అలాగే నిలిచింది. జయలలిత మరణం తరవాత అన్నాడిఎంకె ఇప్పుడు అంతర్ధానం దశలో ఉంది. కర్నాకటలో జనతాదల్ యూ కూడా అదే దశలో ఉంది. తెలంగాణలో కూడా బిఆర్ఎస్ అదే పరిస్థితిని ఎదుర్కొంటోంది. ప్రజలు ఆదరించి అక్కున చేర్చు కుంటే కేసిఆర్ వారికే పంగనామాలు పెట్టి, పాలనలో దొరలపోకడలను చొప్పించి, నిరంకుశ విధానాలకు పట్టం కట్టారు. ప్రజలు ఇలాంటి పార్టీ మనకొద్దని మొన్నటి ఎన్నికల్లో దూరం పెట్టారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో అప్రతిహతంగా అత్యధిక స్థానాలను సాధించుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగిన బిజెపి, ఈసారి తగిన స్థానాలను దక్కించుకోవడంలో కూడా నిరంకుశ విధానాలు అవలంబించడమే అని నిర్మొహ మాటంగా చెప్పుకోవాల్సిందే. ప్రజాస్వామ్య యుతంగా ఉన్న బిజెపిలో మోడీ నిరంకుశ విధానాలతో పార్టీని దిగజార్చారు. ఎన్‌డిఎ పక్షాలతో ఇప్పుడు ఆ పార్టీ నిలబడ్డా..అదే విధానాలను మోడీ కొనసాగిస్తే..బిజెపి కూడా అంతర్ధానదశకు చేరుకుంటుందని గుర్తించాలి. మోడీ ద్వయం అనుసరించిన నిరంకుశ విధానాల కారణంగా మొన్నటి ఎన్నికల్లో గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ నినాదంతో ప్రజలను పట్టించుకోక పోవడంతో ప్రజలు మోడీకి కూడా చెక్ పెట్టేంత పని చేసారు.ఇదో హెచ్చరికగా మోడీ గుర్తించాలి. తాము కోరుకున్న 400 సీట్ల లక్ష్యం సాధించడంలో వెనుక బడడమే గాక, విపక్షాల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవలసి వచ్చింది.అందుకే పొత్తు కుదుర్చుకునే అవసరం ఇప్పటివరకు రాకపోయినప్పటికీ, తెలుగుదేశం, జనతాదళ్ యునైటెడ్ పొత్తుతో మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయక తప్పలేదు. దీంతో తెలుగుదేశం, జెడి(యు) పార్టీలకు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అత్యున్నత భాగస్వామ్యం పొందే అవకాశం లభించింది. ఈ అవకాశం అన్నిప్రాంతీయ పార్టీలకు లభించలేదు.

# బెస్ట్ మ్యూచువల్ ఫండ్స్ ఇవే..

### బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ గడిచిన 5 ఏళ్ల కాలంలో రూ. 10 వేలు ఎస్ఐపీ ని రూ. 13.53 లక్షలు చేసింది



మీరు మ్యూచవల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేయాలనుకుంటున్నారా? బెస్ట్ మ్యూచువల్ ఫండ్స్ కోసం చూస్తున్నారా? అయితే ఇది మీకోసమే. గత 5 ఏళ్ల కాలంలో హైరిటర్న్స్ అందించిన టాప్-10 మ్యూచువల్ ఫండ్స్ లిస్ట్ ఇదే. ఓసారి పరిశీలించండి.

ఇటీవలి కాలంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. అందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా ఎక్కువ మంది ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెడుతున్నారు. మార్కెట్ పరిస్థితులతో సంబంధం లేకుండా క్రమం తప్పకుండా ఒక నిర్ధిష్ట మొత్తాన్ని ఇన్వెస్ట్ చేసేందుకు ఈ ప్లాన్ సాయపడుతుంది. చాలా ఫండ్స్ మంచి రిటర్న్స్ అందిస్తున్న క్రమంలో ఎక్కువ మంది ఇటువైపు తమ పెట్టుబడులను మళ్లిస్తున్నారు. మరి మీరు కూడా ఈక్విటీ మ్యూచవల్ ఫండ్స్ ఇన్వెస్ట్ చేసేందుకు బెస్ట్ ఫండ్స్ కోసం చూస్తున్నారా? అయితే, గత 5 ఏళ్ల సమయంలో ఇన్వెస్టర్లకు మంచి రిటర్న్స్ అందించిన టాప్ 10 మ్యూచువల్ ఫండ్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఇవి ఏకంగా 33.22 శాతం నుంచి 48.22 శాతం మేర వార్షిక రిటర్న్స్ అందించాయి.

రూ.10 వేల సిప్‌తో రూ.19 లక్షలు..

క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ గత ఐదేళ్లలోనే హైరిటర్న్స్ అందించింది. ప్రతి నెల రూ.10 వేలు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పెట్టుబడి పెట్టిన వారికి 48.22 శాతం వార్షిక రిటర్న్స్ తో ఏకంగా రూ.19.01 లక్షల కార్పస్ ఏర్పడింది. ఆ తర్వాత క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ 37.46 శాతం వార్షిక రిటర్న్స్ తో రూ.10 వేల సిప్ ను ఐదేళ్లలో రూ.14.81 లక్షలు చేసింది.

టాప్-10 మ్యూచువల్ ఫండ్స్ ఇవే..

క్వాంట్ స్మాల్ క్యాప్ ఫండ్ 5 ఏళ్లలో రూ.10 వేల సిప్ ను రూ.19.01 లక్షలు చేసింది. ఎక్స్ఐఆర్ఆర్ 48.52 శాతంగా ఉంది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ రూ.10 వేల సిప్ తో 5 ఏళ్లలో రూ.14.81 లక్షలు చేసింది. దీని ఎక్స్ఐఆంఆర్ 37.46 శాతంగా ఉంది.నిప్పాన్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ రూ.10 వేలు నెల నెల పెట్టుబడి పెట్టి ఉంటే 5 ఏళ్లలో రూ.14.79 లక్షలు అయి ఉండేది. దీని ఎక్స్ఐఆర్ఆర్ 37.4 శాతంగా ఉంది.

క్వాంట్ ఫ్లెక్సి క్యాప్ ఫండ్లో రూ. 10 వేలు ఎస్ఐపీ చేసి ఉంటే రూ. 14.49 లక్షలు అయి ఉండేది. ఎక్స్ఐఆర్ఆర్ 36.51 శాతంగా ఉంది. క్వాంట్ ఈఎల్ఎస్ఎస్ ట్యాక్స్ సేవర్ ఫండ్ సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా రూ. 10 వేలు పెట్టుబడి పెట్టి ఉంటే 5 ఏళ్లలో రూ. 14.28 లక్షలు వచ్చేవి. ఎక్స్ఐఆర్ఆర్ రూ. 35.88 శాతంగా ఉంది.

హెచ్ఎస్‌బీసీ స్మాల్ క్యాప్ ఫండ్ గడిచిన 5 ఏళ్ల కాలంలో రూ. 10 వేలు ఎస్ఐపీని.. రూ.13.62 లక్షలు చేసింది. దీని వార్షిక రిటర్న్స్ 33.82 శాతంగా ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ కాంట్రా ఫండ్ గత 5 ఏళ్లలో రూ. 10 వేలు సిప్ ని రూ 13.53 లక్షలు చేసింది. ఎక్స్ఐఆర్ఆర్ 33.56 శాతంగా ఉంది. బ్యాంక్ ఆఫ్ ఇండియా స్మాల్ క్యాప్ ఫండ్ గడిచిన 5 ఏళ్ల కాలంలో రూ. 10 వేలు ఎస్ఐపీ ని రూ. 13.53 లక్షలు చేసింది. ఎక్స్ఐఆర్ఆర్ 33.55 శాతంగా ఉంది.

ఫ్లాంక్లిన్ ఇండియా స్మాలర్ కాస్ ఫండ్ లో 5 ఏళ్ల పాటు రూ. 10 వేలు ఎస్ఐపీ చేసి ఉంటే ఇప్పుడు వాటి విలువ రూ. 13.45 లక్షలు అయి ఉండేది. దీని ఎక్స్ఐఆర్ఆర్ 33.27 శాతంగా ఉంది.

హెచ్‌డీఎఫ్‌సీ స్మాల్ క్యాప్ ఫండ్ లో గత 5 ఏళ్లుగా రూ. 10 వేలు ఎస్ఐపీ చేసిన వారికి ఇప్పుడు వాటి విలువ రూ. 13.43 లక్షలు అయ్యేది. ఈ ఫండ్ వార్షిక రిటర్న్స్ ఎక్స్ఐఆర్ఆర్ 33.22 శాతంగా ఉంది.

# ఎల్లలు దాటిన "మంచాల శంకరయ్య ట్రస్టు" సేవలు.

**"కాశీ" వారణాసిలోనూ వైకుంఠ రథంకు శ్రీకారం.**
**ఇప్పటికే నిజామాబాద్, హైదరాబాద్ తో పాటు పలు జిల్లాల్లో సేవలు.**
**11 ఏళ్లుగా 19,200 మందికి ట్రస్ట్ ద్వారా సేవలు అందించాం.**
**ట్రస్ట్ నిర్వాహకుడు మంచాల జ్ఞానేందర్ వెల్లడి.**







**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, నవంబర్ 2:**

జిల్లా కేంద్రానికి చెందిన మంచాల శంకరయ్య చారిటబుల్ ట్రస్టు సేవలు ఎల్లలు దాటాయి. "కాశీ" వారణాసిలో వైకుంఠ రథం ఎర్పాటుకు ట్రస్టు నిర్వాహకుడు మంచాల జ్ఞానేందర్ శనివారం నగరంలో శ్రీకారం చుట్టారు. ఈ నెల 6 నుండి కాశీలో హరిచంద్ర ఘాట్ వద్ద వైకుంఠ రథం సేవలు ప్రారంభం అవుతాయని జ్ఞానేందర్ తెలిపారు.

**గత 11 ఏళ్లుగా సేవలు.**

మంచాల శంకరయ్య ట్రస్టు ద్వారా గత 11 ఏళ్లుగా సేవలు అందిస్తున్నామని జ్ఞానేందర్ తెలిపారు. నిజామాబాద్ పట్టణంతో పాటు బోధన్, బాన్సువాడ, హైదారాబాద్, సికింద్రాబాద్, సిరిసిల్ల, వేములవాడ, కనగర్తి లలో వైకుంఠ రథాలు ఎర్పాటు చేశామని వివరించారు. 11 ఏళ్ల నుండి 19,200 మందికి తమ వైకుంఠ రథాల ద్వారా సేవలు అందించామని అన్నారు.

**"వైకుంఠ రథం" ఏర్పాటుకు బలమైన కారణం ఉంది.**



గత 11 ఏళ్ల క్రితం అయ్యప్ప దర్శనం కోసం వెళ్తున్నప్పుడు బెంగుళూరులో తన కళ్ళ ముందు ఒక వ్యక్తి మరణించాడు. అతన్ని తీసుకెళ్ళడానికి, డబ్బులు లేక అతని భార్య దిక్కుతోచని స్థితిలో ఉండటం చూశానని జ్ఞానేందర్ తెలిపారు. విషయం తెలుసుకున్న తాను కొంత డబ్బు ఇచ్చి, శబరిమలై వెళ్లానని అన్నారు. కొండ ఎక్కేటప్పుడే అనాధలకు సేవలు చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. తన భార్య సలహాతో వైకుంఠ రథం ఏర్పాటుకు పూనుకున్నానని, తన తండ్రి శంకరయ్య పేరుతో చారిటబుల్ ట్రస్టు నెలకొల్పానని పేర్కొన్నారు.

**7,200 భగవత్ గీత పుస్తకాల ఉచితంగా పంపిణీ.**

ప్రతి మనిషికి భగవత్ గీత డిక్షనరీ లాంటి దని, చదివిన వారిలో తప్పకుండా మార్పు వస్తుందని మంచాల జ్ఞానేందర్ అన్నారు.
హిందూ సంప్రదాయాలను కాపాడాలని ఉద్దేశంతో గత 9 ఏళ్లలో 7, 200 భగవత్ గీత పుస్తకాలను ఉచితంగా అందించామని అన్నారు.
ఎవరు కావాలన్న తనను సంప్రదించాలని అన్నారు. భవిష్యత్తులో ప్రజలకు మరిన్ని సేవ కార్యక్రమాలు అందించడానికి కృషి చేస్తానని జ్ఞానేందర్ తెలిపారు.

# కులగణనకు ఉపాధ్యాయులందరిని తీసుకోవాలి.

## - టిపిటిఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్.

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, నవంబర్ 2:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన ప్రక్రియను చేపట్టడానికి ఉపాధ్యాయ సంఘాలు సిద్ధంగా ఉన్నామని తెలిపినప్పటికీ, ప్రభుత్వం
కేవలం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకే ఆ విధులను కేటాయించడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ ఖండించారు.
ఉపాధ్యాయుల మధ్య వైషమ్యాలను తెచ్చే విధంగా కాక, రాష్ట్రవ్యాప్తంగా అన్ని యాజమాన్యాల పాఠశాలల్లోని సర్ ప్లస్ ఉపాధ్యాయులను ఈ విధుల్లోకి తీసుకొని, తక్కువ కాలంలో కులగణన ప్రక్రియను పూర్తి చేయాలని, ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాల నష్టపోకుండా చూడాలని కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హైదరాబాద్ జిల్లా నాయకత్వంలో శనివారం సికింద్రాబాద్ మండలంలోని ఆదెయ్య మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గుండా ఈశ్వరయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల న్యూ నల్లగుట్ట, ఓల్డ్ నల్లగుట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, కళాసిగూడ, వైఎంసిఏ, కింగ్స్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి సమస్యలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ తో పాటు పాల్గొన్న రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ మాట్లాడారు. గత ప్రభుత్వంలో




పరిష్కారం కానీ కొన్ని సమస్యలు ప్రస్తుత ప్రభుత్వం పరిష్కరించడంలో ఉపాధ్యాయ సంఘాల కృషి ఉందని, దానిలో భాగంగానే దాదాపు 20 వేల మంది ఉపాధ్యాయులకు ప్రమోషన్లు లభించడం, అనంతరం బదిలీలు, నూతన డీఎస్సీ 2024 నియామకాల ద్వారా 11 వేల మంది కొత్త టీచర్లు ప్రభుత్వ పాఠశాలలకు రావడాన్ని ఆహ్వానిస్తూ, ప్రభుత్వాన్ని అభినందిస్తున్నామన్నారు.
అయితే ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చినట్టుగా వెంటనే మరో రెండు డి ఏ లను విడుదల చేయాలని, పిఆర్సి కమిటీ నివేదిక తప్పించుకొని ఆలస్యం చేయకుండా అమలు చేయాలని, 12 నెలలకి పైబడిన ఆర్థిక బిల్లులు అన్నింటిని క్లెయిమ్ చేసిన మొత్తం సొమ్ముతో సంబంధం లేకుండా వరుస క్రమంలో చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు మరియు 2024 డీఎస్సీ ఉపాధ్యాయుల నియామకాల ప్రక్రియ పూర్తి అయినప్పటికీ, నేటికీ అనేక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఇంకా ఉందని, అస్తవ్యస్తంగా డీఎస్సీ 2024లో వేకెన్సీ
లను ప్రదర్శించడం ద్వారా జరిగిన పొరపాట్లను వెంటనే సవరించాలని, గతంలో బదిలీ అయినా రిలీవ్ కానీ, ఇంకా డిప్యూటేశన్ లలో కొనసాగుతున్న వారిని రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. వెంకటేశ్వర ప్రసాద్, బి రాంబాబు, సికందరాబాద్ మండల అధ్యక్షులు జి. సురేష్, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

# కులగణన దేశానికే ఆదర్శం.



## భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈసర్వే ఆధారంగానే ఉంటాయి. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 2:**

తెలంగాణలో ఈ నెల 6 నుంచి చేపట్టబోయే కులగణన దేశానికే ఆదర్శం అని, ప్రజలందరు భాగస్వాములు కావాలని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో శనివారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కులగణన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, గత అనేక ఏళ్లుగా బీసీలు తమ సమస్యలను విన్నవించినా ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామి మేరకు కులగణన చేపట్టడం జరుగుతుందన్నారు. తెలంగాణను మోడల్ గా తీసుకుని జనవరి నుంచి కేంద్రం సెన్సెస్ ను చేపట్టాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో అన్ని పథకాలకు ఈసర్వే ఆధారంగానే ఉంటాయి కాబట్టి ప్రజలు తప్పని
సరిగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ ప్రోత్బలంతో దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. నాయకులు కాసుల బాలరాజ్, వడ్డేపల్లి సుభాష్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# డైట్, కాస్మెటిక్ చార్జీల పెంపు హర్షనీయం.

## బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్).

**వేగుచుక్క న్యూస్, హైదారాబాద్, నవంబర్ 2:**

రాష్ట్రం లోని ప్రభుత్వ వసతి గృహాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకుల హాస్టళ్ల పరిధిలోని విద్యార్థులందరికీ ప్రభుత్వం డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచడం పట్ల బాలల హక్కుల సంక్షేమ సంఘం(బిహెచ్ఎస్ఎస్) హర్షం వ్యక్తం చేసింది. ప్రస్తుతం అమలులో ఉన్న రేట్లకు 40 శాతం మేరకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలన్న అధికారుల నేతృత్వంలోని కమిటీ ప్రతిపాదనలను ముఖ్యమంత్రి యథాతథంగా ఆమోదించడం సంతోషించదగ్గ పరిణామం అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు కిష్టయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంజమూరి రఘునందన్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పెంపుదల వల్ల రాష్ట్రంలో 7,65,705 మంది విద్యార్థినీ విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుందనీ, అందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పెంచిన డైట్, కాస్మెటిక్ చార్జీలు సక్రమంగా విద్యార్థులకు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# దేశాయి బీడీయాజమాన్యం వేదింపులు ఆపాలి.

## - సిఐటియు డిమాండ్.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, నవంబర్ 2**

కార్మికులపై దేశాయి బీడీయాజమాన్యం వేదింపులు ఆపాలని తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కె. చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా లేబర్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశాయి బీడీ కంపెనీ యాజమాన్యం చేస్తున్నటువంటి దోపిడీని ప్రశ్నించినందుకు కార్మికులపై వేధింపులకు పాల్పడుతుందని అన్నారు. ప్రతి వెయ్యి బీడిలకు కార్మికుల నుంచి అక్రమంగా పది రూపాయలు వసూలు చేస్తున్నారని, చాట్, శాంపిల్ పేరుతోనూ దోపిడీ చేస్తున్నారని అన్నారు. దీనితో ప్రతి నెల ఒక కోటి 60 లక్షల రూపాయల వరకు కార్మికులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. దీనిపై తమ సంఘం తరపున ఆందోళన చేస్తే మాట్లాడుదాం అని హామి ఇచ్చి, బ్రాంచీలకు వెళ్లి కార్మికులను బెదిరించడం జరుగుతుందని అన్నారు. దీనిని వెంటనే ఆపాలని, లేదంటే సిఎం కార్యాలయంలో పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి కర్రోల్ల సత్యం, జిల్లా నాయకులు బోనగిరి శ్రీహరి పాల్గొన్నారు.

# కొత్త రిలీజ్ డేట్ ఇదేనా?



ప్రభాస్ నాగ్ అశ్విన్ కాంబోలో రాబోతోన్న కల్కి 2898 ఏడీ మూవీ గురించి వచ్చే ప్రతీ అప్డేట్ ఎంతగా వైరల్ అవుతుంటుందో అందరికీ తెలిసిందే. ఈ మూవీలో దీపిక పదుకొణె, అమితాబ్, కమల్ హాసన్ వంటి వారంతా నటించారు. ఈ మూవీని ముందుగా మే 9న విడుదల చేయాలని భావించారు. కానీ ఎన్నికల సందర్భంగా ఈ చిత్రాన్ని వాయిదా వేయాలని అనుకుంటున్నారట. ప్రభాస్, దీపిక పదుకొణె, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ వంటి భారీ తారాగణంతో నాగ్ అశ్విన్ కల్కి 2898 ఏడీ సినిమాను సిన సంగతి తెలిసిందే. అశ్వనీదత్ భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మించాడు. తనకు లక్కీ డేట్‌గా ఉండే మే 9న ఈ మూవీని విడుదల చేయాలని అనుకున్నాడు. కానీ ఎన్ని కలు వచ్చి పడటంతో సినిమాను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంత వరకు సినిమాను వాయిదా వేయబోతోన్నామని మాత్రం అధికారికంగా ప్రకటించలేదు. కానీ తప్పకుండా పోస్ట్ పోన్ అవుతుందని మాత్రం అంతా అనుకుంటున్నా రు. మే 9న జగదేక వీరుడు అతిలోక సుందరి, మహానటి వంటి చిత్రాలను రిలీజ్ చేసి బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టాడు. ఇక తమకు కలిసి వచ్చే ఆ డేట్‌నే కల్కి సినిమాకు ఎంచుకున్నారు. అయితే ఈ ప్రాజెక్ట్ కే సినిమాకు ఎన్నికలు అడ్డం పడ్డాయి. మే అంతా కూడా ఎన్నికల హడావిడే ఉంది. అందుకే ఈ సినిమాను వాయిదా వేయాలని అనుకుంటున్నారట. అయితే మరీ ఎక్కువ రోజులు వాయిదా వేయడం కూడా మంచిది కాదనే ఉద్దేశంలో యూనిట్ ఉందట. అందుకే మే 30న ఈ చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారట. ఈ మేరకు నెట్టింట్లో ఈ కొత్త రిలీజ్ డేట్ చక్కర్లు కొడుతోంది. మరి చిత్రయూనిట్ నుంచి అధికారిక ప్రకటన ఎప్పుడు వస్తుందో చూడాలి. ఏది ఏమైనా ఈ మూవీతో వరల్డ్ వైడ్‌గా ప్రభాస్ సత్తాను నాగ్ అశ్విన్ చాట బోతోన్నాడు. ఈ మూవీ మహా భారతం పీరియడ్ నుంచి మొదలుకొని 2898 సంవత్సరం వరకు సాగుతుందని తెలుస్తోంది. మైథాలజీ, టైం ట్రావెల్ కథ అంటూ ప్రాజెక్ట్ కే మీద ఎన్ని వార్తలు వచ్చాయో అందరికీ తెలిసిందే.

# కొత్త జోడీ దొరికింది!





తేజకు జోడీగా రితికా నటించబోతుందని సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌లో ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. టాలీవుడ్‌లో మొదటి సూపర్ హీరో కాన్సెప్ట్‌తో వచ్చిన హనుమాన్ సినిమాతో తేజ సజ్జా భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాడు. సంక్రాంతి కానుకగా వచ్చిన హనుమాన్ టాలీవుడ్ ఇండస్ట్రీలో భారీ విజయాలు సాధించిన సినిమాల జాబితాలో చేరి పోయింది. హనుమాన్‌కి సీక్వెల్ కి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతోంది. ఆ గ్యాప్‌లో తేజ సజ్జా ఓ భారీ కమర్షియల్ ఎంటర్ టైనర్ ను చేసేందుకు సిద్ధం అయ్యాడు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో తేజ సజ్జా హీరోగా నటించబోతున్న ట్లుగా ఇప్పటికే క్లారిటీ వచ్చింది.అదే సినిమాలో మరో హీరోగా మంచు మనోజ్ నటించబోతున్నాడు. ఇద్దరు హీరోలు కలిసి నటించబోతున్న భారీ మల్టీ స్టారర్ మూవీ లో హాయ్ నాన్న మూవీలో నటించి మెప్పించిన ముద్దుగుమ్మ రితికా నాయక్ ను ఒక హీరోయిన్‌గా ఎంపిక చేయడం జరిగింది. తేజ కు జోడీగా రితికా నటించబోతుందని సమాచారం అందుతోంది. ఈ మధ్య కాలంలో టాలీవుడ్ లో ఈమెకు మంచి గుర్తింపు దక్కింది. హాయ్ నాన్నకు ముందు అశోక వనంలో అర్జున కళ్యాణం సినిమాలో కూడా హీరోయిన్‌గా నటించిన రితికా నటించి మెప్పించింది. రితికా తెలుగులో ముందు ముందు భారీ సినిమాల్లో నటించే అవకాశాలు ఉన్నాయి. అందంతో పాటు నటనతో అలరించే సత్తా ఈ అమ్మడి సొంతం. అందుకే తేజతో నటించబోతున్న ఈ సినిమా హిట్ అయితే ముందు ముందు స్టార్ హీరోలకు జోడీ కట్టే అవకాశాలు ఉన్నాయి. మొత్తానికి మన సూపర్ హీరో తేజకి కొత్త జోడీ దొరికింది.

# అభిమాని కోసం సక్సెస్ మీట్‌కి 'దేవర'!



ఇప్పుడు ఎన్టీఆర్ తనపై ఇంతటి అభిమానం కనబరుస్తున్న సిద్దు జొన్నలగడ్డ కోసం సక్సెస్ మీట్ లో పాల్గొనెందుకు సిద్ధం అయ్యాడు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర సినిమా షూటింగ్‌తో బిజీగా ఉన్నాడు. త్వరలోనే దేవర సినిమా షూటింగ్‌ను ముగించి వార్ 2 సినిమా షూటింగ్‌కి జాయిన్ అవ్వాలని ఎన్టీఆర్ భావిస్తున్నాడు. ఇలాంటి సమయంలో కూడా తన అనుకున్న వారికి, తనను అభిమానించే వారికి కావాల్సినంత సమయంను ఎన్టీఆర్ ఇస్తూనే ఉంటారు. తాజాగా విశ్వక్ సేన్ మరియు సిద్దు జొన్నలగడ్డ ను కలిసిన విషయం తెల్సిందే. ఇద్దరికి కూడా ఎన్టీఆర్ అంటే చాలా అభిమానం. ఆ విషయాన్ని చాలా సందర్భాల్లో వారు చెప్పుకొచ్చారు. అలా తమ అభిమాన నటుడిని నిర్మాత నాగ వంశీతో కలిసి విశ్వక్ సేన్ మరియు సిద్దు లు కలిసి కొద్ది సమయం సరదాగా గడిపారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ అంటూ ఫోటోలు కూడా షేర్ చేసిన విషయం తెల్సిందే. ఇప్పుడు ఎన్టీఆర్ తనపై ఇంతటి అభిమానం కనబరుస్తున్న సిద్దు జొన్నలగడ్డ కోసం సక్సెస్ మీట్‌లో పాల్గొనెందుకు సిద్ధం అయ్యాడు. టిల్లు స్క్వేర్ సక్సెస్ మీట్ లో ఎన్టీఆర్ పాల్గొనబోతున్నా డు. సిద్దు జొన్నలగడ్డ హీరోగా అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్ గా సితార ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్‌లో రూపొంది ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చిన టిల్లు స్క్వేర్ మూవీ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. 8 రోజుల్లో దాదాపుగా వంద కోట్ల రూపాయల వసూళ్లు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం సినిమాకు భారీ సక్సెస్ మీట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించుకు న్నారు. ఆ సక్సెస్ మీట్‌కు ఎన్టీఆర్ ముఖ్య అతిథిగా హాజరు అవ్వబోతున్నాడు. సిద్దు కు తనపై ఉన్న అభిమానం కోసం దేవర ఈ మీట్ కు వచ్చేందుకు ఒకే చెప్పి ఉంటాడు.

# ఇదొక సంచలనం



పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన ది గోట్ లైఫ్ మూవీ ఇప్పుడు మాలీవుడ్‌లో సంచలనంగా మారింది. తెలుగులోనూ ఈ మూవీకి మంచి ప్రశంసలు వచ్చాయి. కానీ ఇలాంటి సినిమాలు థియేటర్లు తెలుగు ఆడియెన్స్ అంతగా ఆదరించరన్న సంగతి తెలిసిందే. కానీ మాలీవుడ్‌లో మాత్రం ఈ మూవీ రికార్డులు క్రియేట్ చేస్తోంది. మలయాళంలో ప్రస్తుతం వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లు వస్తున్నాయి. ప్రేమలు, మంజుమ్మల్ బాయ్స్ ఆల్రెడీ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచాయి. వంద, రెండు వందల కోట్ల క్లబ్బులో జాయిన్ అయ్యాయి. అలా ఇప్పుడు స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ నటించిన "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా కూడా రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఈ మూవీ గత నెల 28న పాన్ ఇండియా స్థాయిలో మలయాళంతో పాటు హిందీ, తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో విడుదలైన సంగతి తెలిసిందే. తెలుగులో ఈ సినిమాను మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీకి తెలుగులో మంచి ప్రశంసలు దక్కాయి. అయితే ఇక్కడ మాత్రం కలెక్షన్లు చెప్పుకునే రేంజ్‌లో అయితే రావడం లేదు. కానీ "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా 9 రోజుల్లో వరల్డ్ వైడ్ గా 100 కోట్లకు పైగా గ్రాస్ కలెక్ట్ చేసి రికార్డులు క్రియేట్ చేసింది. వరల్డ్ వైడ్ గా 1720 స్క్రీన్స్ లో "ది గోట్ లైఫ్" (ఆడు జీవితం) సినిమా రన్ అవుతోన్న సంగతి తెలిసిందే. మాలీవుడ్‌లో వంద కోట్లు కొల్లగొట్టడం అంటే ఇండస్ట్రీ హిట్లు అన్న మాటే. ఈ ఏడాది వరుసగా అక్కడి మేకర్లు హిట్ల మీద హిట్లు కొడుతున్నారు. పృథ్వీరాజ్ సినిమాలకు అక్కడ మంచి గిరాకీ ఉంటుంది. ఇక ఈ మూవీ ఇప్పుడు సక్సెస్ ఫుల్ గా ఫస్ట్ వీక్ కంప్లీట్ చేసుకుని రెండో వారంలోకి అడుగుపెట్టింది. రెండో వారంలోనూ బాక్సాఫీస్ వద్ద మంచి ఆదరణ పొందుతోంది. ఈ సినిమాను బెన్యామిన్ రాసిన గోట్ డేస్ నవల ఆధారంగా అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ బ్లెస్సీ రూపొందించిన విషయం విధితమే. విజువల్ రొమాన్స్ బ్యానర్ ఈ సినిమాను మలయాళ చిత్ర పరిశ్రమలో ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ గా భారీ బడ్జెట్ తో నిర్మించింది. 90వ దశకంలో జీవనోపాధి వెతుక్కుంటూ కేరళను వదిలి విదేశాలకు వలస వెళ్లిన నజీబ్ అనే యువకుడి జీవిత కథను వాస్తవ ఘటనల ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాలో పృథ్వీరాజ్ సుకుమారన్ తో పాటు హాలీవుడ్ యాక్టర్ జిమ్మీ జీన్ లూయిస్, అమలాపాల్, కేఆర్ గోకుల్, అరబ్ ఫేమస్ యాక్టర్స్ తాలిబ్ అల్ బలూషి, రిక్ ఆబే ఇతర కీలక పాత్రల్లో నటించారు.

# అన్ని కోట్లు ఇస్తున్నారా?



అవును అక్షరాల 10 కోట్లకు పైగానే పారితోషికం తీసుకుంటుందిట. దక్షిణాది పారితోషికంతో పోల్చితే అక్కడ రెట్టింపు అందుకుంటుందని తెలుస్తోంది. నేచురల్ పెర్ఫార్మర్ సాయిపల్లవి ఎంతటి ప్రతిభావంతురాలన్నది చెప్పాల్సిన పనిలేదు. కటౌట్ కాకపోయినా తనలో ఉన్న కంటెంట్ తో రాణిస్తోన్న నటి ఆమె. అందుకే ఎంత మంది కొత్త భామలొచ్చినా ఆమెకి పోటీ కాదనే చెప్పాలి. నెంబవర్ వన్ రేసులో ఎంతమంది హీరోయిన్లు ఉన్నా! సాయి పల్లవికంటూ ప్రత్యేకమైన ట్రాక్ వేసుకుని ముందు కెళ్తుంది. గ్లామర్ పాత్రలకు దూరంగా ఉంటుంది. కేవలం డీసెంట్ పాత్రల మాత్రమే చేస్తుంది. అందులోనూ నటనకు ఆస్కారం ఉండాలి. ఇలా తనకంటూ కొన్ని నియమ నిబంధనలున్నాయి. ఆ ప్రకారం ముందుకెళ్తుంది. అందుకు తగ్గ అవకాశాలే అమ్మడు అందుకుంటుంది. ఇక్కడ ఆమె ఒక్కో సినిమాని నాలుగు నుంచి ఐదు కోట్లు పారితోషికం అందుకుంటుంది. నిర్మాతల్ని అధికంగా డిమాండ చేస్తోందనిగానీ.... అదనపు భారాలు మోపుతుందని గానీ ఏ నాడు తెరపైకి వచ్చింది లేదు. ఎందుకంటే అమ్మడు ఇండస్ట్రీలో కొన్ని ఎథిక్స్ తో ముందుకెళ్లుంది. ఎంతో డౌన్ ఎర్త్ ఉంటుంది. తాను హీరోయిన్ అనే ఫీల్‌ని పక్కనబెట్టి అందరితో కలిసి పోయే మనస్థత్వం గలది. ఆ రకమైన లక్షణం కూడా పల్లవిని తెలుగు ఆడియన్స్ ని మరింత దగ్గర చేసింది. ప్రస్తుతం సాయి పల్లవి బాలీవుడ్ లో 'రామాయణ్'లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో సీత పాత్రలో నటిస్తోంది. మరి ఈ సినిమాకి అమ్మడు తీసుకునే పారితోషికం ఎంతో తెలిస్తే స్టన్ అవ్వడం ఖాయం. అవును అక్షరాల 10 కోట్లకు పైగానే పారితోషికం తీసుకుంటుందిట. దక్షిణాది పారితోషికంతో పోల్చితే అక్కడ రెట్టింపు అందుకుంటుందని తెలుస్తోంది. మరి డిమాండ్ చేయని హీరోయిన్‌కి అంత ఎందుకు ఇస్తారు? అంటే ఇక్కడ తన మార్కెట్‌ని బాలీవుడ్ పెంచినట్లు సమాచారం. ఇన్ని కోట్లు ఇవ్వండని సాయిపల్లవి అడగలేదుట. తన ప్రతిభని... ఫాలోయింగ్‌ని చూసి దర్శక-నిర్మాతలు ఆమాత్రం చేయాలని నిర్ణయించి ఇచ్చినట్లు ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుంది.

# వైట్ అండ్ వైట్‌లో హాట్ బ్యూటీ!



తెలుగమ్మాయి శోభిత దూళిపాళ సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ టూ హాలీవుడ్ వయా టాలీవుడ్ మీదగా దూసుకెళ్లిన బ్యూటీ. తెలుగమ్మాయి శోభిత దూళిపాళ సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. బాలీవుడ్ టూ హాలీవుడ్ వయా టాలీవుడ్ మీదగా దూసుకెళ్లిన బ్యూటీ. ఓ తెలుగు నటి ఇంగ్లీష్ సినిమా చేయడం అన్నది నిజంగా ప్రశంసించదగ్గ విషయం. ఎంతో మంది తెలుగు భామలున్నా! ఎవరికీ సాధ్యం కానిది శోభిత సాధ్యం చేసి చూపించింది. సినిమా ఛాన్స్ అనేది ఇండియాలో ఎంత కష్టమో అందరికీ తెలిసిందే. సొంత భాషలో యాచిస్తేగానీ అవకాశాలు రావు. అలాంటిది ఏకంగా భాషకానీ భాషలో..దేశం కానీ దేశంలో వరల్డ్ లోనే ఫేమస్ అయ్యే హాలీవుడ్‌లో అవకాశం అందుకుని షెభాష్ అనిపించింది శోభిత. ఆమె హాలీవుడ్‌లో మంకీ మ్యాన్ అనే సినిమాలో నటించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 5న ఆ చిత్రం రిలీజ్ అయింది. ఫ్యాన్స్‌కు అనసూయ సూపర్ ట్రీట్ ఇక బ్యూటీ సినిమా ప్రమోషన్ కోసం రకరకాల కార్యక్రమాల్లో పాల్గొంది. తాజాగా అలాంటి ఈవెంట్ కి సంబంధించిన ఫోటో ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది.

# ఉపాసన బాటలో...



రకుల్ ప్రీత్ ప్రస్తుతం తెలుగులో అంతగా కనిపించడం లేదు. టాలీవుడ్‌లో రకుల్‌కు ఎక్కువగా ఆఫర్లు కూడా రావడం లేదు. ఆమె ఎక్కువగా బాలీవుడ్ మీద ఫోకస్ పెట్టేసింది. అక్కడ అజయ్ దేవగణ్‌తో వరుసగా సినిమాలు చేస్తూ వచ్చింది. రకుల్ ఈ మధ్యే తన ప్రియుడు జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుంది. ఇప్పుడు రకుల్ పర్సనల్ లైఫ్‌ను బాగానే ఎంజాయ్ చేస్తోంది. రకుల్ ఎక్కువగా సినిమాలు చేయడం లేదనిపిస్తోంది. సినిమాలున్నా లేకపోయినా రకుల్ మాత్రం వ్యాయామం, యోగా, వర్కౌట్లను మాత్రం కంపల్సరీగా చేస్తుంటుంది. రకుల్ ఫిట్ నెస్, స్ట్రిక్ట్ డైట్ గురించి మంచు లక్ష్మి చెప్పిన వీడియోలు ఆ మధ్య బాగానే వైరల్ అయ్యాయి. రకుల్ ఫుడ్ విషయంలో ఎంతో సెలెక్టివ్‌గా ఉంటుందట. ఇప్పుడు రకుల్ ఫుడ్ సీక్రెట్స్ అన్నీ కూడా అభిమానులకు తెలియబోతోన్నాయి. ఉపాసన మాధిరి రకుల్ కూడా ఫుడ్ బిజినెస్, ఫుడ్ కుకింగ్ వీడియోలను చేయబోతోన్నట్టుగా తెలుస్తోంది. ఈ వేసవి నుంచి అందరికీ ఉపశమనం కలిగించేలా ఏవైనా చిట్కాలు చెబుతుందా? ఆమె ఆహారపు అలవాట్ల గురించి చెబుతుందా? ఆమె తీసుకునే డైట్‌కు తగ్గ ఫుడ్‌ను అందరికీ నేర్పిస్తుందా? అన్నది చూడాలి. ఉగాది నుంచి మాత్రం షురూ చేస్తున్నట్టుగా చెప్పేసింది. టేస్ట్ ప్లస్ హెల్తీ అంటూ వదిలిన ఈ వీడియో ఇప్పుడు నెట్టింట్లో వైరల్ అవుతోంది. అత్తమ్మ కిచెన్ అంటూ ఉపాసన ఫుడ్ బిజినెస్ ప్రారంభించేసింది. మరి రకుల్ కూడా అలాంటిది ఏమైనా చేస్తుందా? అన్నది చూడాలి. రకుల్ చివరగా అయలాన్ అంటూ శివ కార్తికేయన్‌తో సందడి చేసింది. ఆ మూవీ కోలీవుడ్‌లో ఓ మోస్తరుగా ఆడింది.